జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 30, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## తుఫాన్ ఎఫెక్ట్...
## కొట్టుకుపోయిన రోడ్డు



వివరాలు 5లో..



# రహదారులపై...
# డేంజర్ గుంతలు..!



వాహనంపై ప్రయాణించాలంటే గజగజ వణుకుతున్న వాహనదారులు

నిద్రమత్తులో సంబంధిత శాఖల అధికారులు

రోడ్ల దుస్థితి పట్ల అధికారులపై స్థానికుల ఆగ్రహం

మేడ్చల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):ముక్కు పిండి ప్రజల నుండి పన్నులు వసూలు చేసే అధికారులు ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాల కల్పనలో పూర్తిగా విఫలమవుతున్నారు అని చెప్పేందుకు ఉదాహరణగా మేడ్చల్ పట్టణంలోని రహదారులపై ఉన్న గుంతలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నిత్యం వాహనదారులు రోడ్లపై ఉన్న గుంతల వల్ల ప్రయాణించే సమయంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించినటువంటి అధికారులు సైతం నిత్యం ఇవే ప్రయాణిస్తుంటారు. అధికారుల కళ్ళకు

3లో..

## పోలీస్ అమరవీరుల త్యాగాలు
# చిరస్మరణీయం

- అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి
- నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెండ్
- సుధీర్ బాబు ఐపిఎస్, రాచకొండ పోలీస్ కమిషనర్

వివరాలు 4లో.






## మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ...
# అప్రమత్తంగా ఉండాలి

-జలమండలి,రెవెన్యూ అధికారులు

జంట జలాశయాలకు మరోసారి భారీ వరద

హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల

గండిపేట జలాశయం నుండి 6 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల


జలాశయానికి 3,400 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో 2,240 క్యూసెక్కులు

హిమాయత్ సాగర్ జలాశయం నుండి 4 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల

5 లో..

## నిండు కుండలా తలపిస్తున్న సహదేవి సముద్రం

8లో..



# పెండింగ్ బిల్లుల విడుదల కొరకు పోరాటం..

## - ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పి.శ్రీపాల్ రెడ్డి..

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులకు మరియు పి ఆర్ సి విషయంలో పోరాటం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుత్బుల్లాపూర్ మండలంలో సాయి ఫంక్షన్ హాల్ లో పిఆర్టియు మండల అధ్యక్షులు ఎస్.సుభాష్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయులు డి.భగవంతు రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు పెట్టు నిబంధనను రద్దు చేసేందుకు న్యాయపోరాటం చేస్తున్నట్లు తెలిపారు.జీపీఫ్,ట్సగిలి లకు సంబంధించిన మనం దాచుకున్న డబ్బులను సరైన సమయంలో ఇవ్వకపోవడం దారుణమని సి.ఆర్.టి.టి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ విచారం వ్యక్తం చేశారు.ఎంఎల్సి ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమానికి సిద్ధమని చెప్పారు.ఈ



కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు వై.రామేశ్వర్ గౌడ్,సిహెచ్ ఆనంద్ రెడ్డి,ఏ.ఎం.ఓ రవీందర్ రాజు,జిహెచ్ఎంఏ అధ్యక్షులు రామ్ రెడ్డి,కుత్బుల్లాపూర్ మండల ఎంఈఓ జెమినీ

# పత్తి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి విన్నపించిన కేశవరెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లిలో మొంథ తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి కురిసిన బారి వర్షానికి పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని,రంగు మారిన పత్తితో పాటు తడిసిన పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి బుధవారం ఫోన్లో సమస్యను వివరించారు. తలకొండపల్లి మండలంలో 6500ఎకరాలో పైగా పత్తి పంటను రైతులు సాగు చేశారని,పత్తి తీసే సమయంలో తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పూర్తిస్థాయిలో పత్తి దెబ్బతిందని ఆయన మంత్రితో ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వపరంగా ఆదుకొని బాసటగా నిల్వాలని ఆయన మంత్రిని కోరినట్లు తెలిపారు.మంత్రి సానుకూలంగా స్పందించి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని నష్టపోయిన రైతులకు నష్టం పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కేశవరెడ్డి పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్‌కు కొత్త శోభ

## - హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డీఈవో చొరవతో పాఠశాలకు పెయింటింగ్ కార్యక్రమం ప్రారంభం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ ఆధ్వర్యంలో, నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణానికి కొత్త మెరుగులు అద్దేందుకు పెయింటింగ్ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి యునైటెడ్ వే కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్ వెల్స్ ఫార్గో అనే ఎన్‌జీఓలు సహకారం అందించాయి. ఈ ముఖ్య కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుచిత్ర,ఎన్జీవో సభ్యులు మురళి కృష్ణ,యశ్వంత్, షేక్ అజార్ ప్రారంభించారు.మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ,పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడం మరియు విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించడం అనేది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ మంచి పనిలో భాగమైన ఎన్‌జీఓల సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే విద్యాసాగర్ హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అందే శ్రీధర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ కంచుమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రవికుమార్ తో పాటు ఇతరులు,పాఠశాల సిబ్బంది,60 మంది ఎన్‌జీఓల వాలంటీర్స్ పాల్గొన్నారు.

# బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి లో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ ఎఫెక్ట్... కొట్టుకుపోయిన రోడ్డు

## - రోడ్డు మరమ్మత్తులు చేయాలని వీరన్నపల్లి గ్రామస్థుల వినతి

**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి నుండి వీరన్నపల్లికి వెల్లే రహదారి తుఫాన్ ఎఫెక్ట్ కారణంగా రోడ్డు ద్వంసం అయింది. రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వీరన్నపల్లి గ్రామస్థులు బుధవారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను కారణంగా పెద్ద ఎత్తున నీరు వచ్చి రోడ్డుపై ప్రవహించడంతో రోడ్డు ద్వంసం అయినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని ఎమ్మెల్యేకు సోషల్ మీడియాలో విజ్ఞప్తి చేస్తున్నారు. అకాలీ వర్షాల ప్రభావంతో ప్రతి ఏటా ఇలాగే జరుగుతుందని బిటి రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన లిమాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఓ బి సి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, న్ ఎం సి స్.సి సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# మంచినీరు సరఫరా చేయని బిల్లులకు మినహాయింపు ఇవ్వాలి

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్

## మంచినీరు సరఫరా చేయని బిల్లులకు మినహాయింపు ఇవ్వాలని జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి వినతి

**రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)** మంచినీరు సరఫరా చేయని బిల్లులకు మినహాయింపు ఇవ్వాలని బండ్లగూడ జాగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ, గంధంగూడా కాలనీవాసులకు గత మూడు సంవత్సరాలుగా మంచినీటి సరఫరా జరగలేదు, కేవలం పైపులైన్లు వేసి వదిలేయడం జరిగిందన్నారు. ఇటీవలే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో నూతనంగా నిర్మించిన రిజర్వాయర్లను పరీక్షలు జరిపి నీటి సరఫరా మొదలు చేయడం మొదలు పెట్టారు.గత మూడు సంవత్సరాల నుంచి మంచినీటి సరఫరా చేయకుండా బిల్లులు రావడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంటికి దాదాపు పదివేల పైననే బిల్లులు పెండింగ్లో ఉన్నాయి, దాదాపు ఇటువంటి గృహాలు వందల్లో ఉన్నాయన్నారు.మంచినీటి సరఫరా జరగని బిల్లులను మినహాయిస్తే అనేకమందికి మేలు జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానికులు జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిఎం ఈ సమస్యని జలమండలి ఎండి దృష్టికి తీసుకెళ్లి ,మంచినీరు పొందని పెండింగ్ బిల్లుల నుండి మినహాయింపు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్, కాలనీవాసులు రవి చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారులపై... డేంజర్ గుంతలు..!

## వాహనంపై ప్రయాణించాలంటే గజగజ వణుకుతున్న వాహనదారులు
## నిద్రమత్తులో సంబంధిత శాఖల అధికారులు
## రోడ్ల దుస్థితి పట్ల అధికారులపై స్థానికుల ఆగ్రహం







**మేడ్చల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** ముక్కు పిండి ప్రజల నుండి పన్నులు వసూలు చేసే అధికారులు ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాల కల్పనలో పూర్తిగా విఫలమవుతున్నారు అని చెప్పేందుకు ఉదాహరణగా మేడ్చల్ పట్టణంలోని రహదారులపై ఉన్న గుంతలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నిత్యం వాహనదారులు రోడ్లపై ఉన్న గుంతల వల్ల ప్రయాణించే సమయంలో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించినటువంటి అధికారులు సైతం నిత్యం ఇవే ప్రయాణిస్తుంటారు. అధికారుల కళ్ళకు రోడ్లపై ఏర్పడిన గుంతల సమస్య కనిపించడం లేదా అని స్థానిక ప్రజలతోపాటు వాహనదారులు ప్రశ్నిస్తు న్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళలో గుంతలు కనబడకపోవడంతో పలు సందర్భాల్లో ప్రమాదాల బారిన పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే గుంతల మయంగా మారిన టువంటి రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు కాకుండా దీర్ఘకాలికంగా సమస్యను పరిష్కరించాలని స్థానిక మేడ్చల్ పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**మేడ్చల్ పట్టణమంతా గుంతలే..**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఏ యొక్క కాలనీలో అయినా గుంతలు లేని రోడ్డు కనిపిస్తే ఒట్టు. పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ కోర్టు రోడ్డు, జయశంకర్ విగ్రహం నుండి కిష్టాపూర్ రోడ్డులోనున్న కేఎల్ఆర్ కమాన్ రోడ్డు, మేడ్చల్ బస్సు డిపో నుండి కిష్టాపూర్ వెళ్లే రోడ్డు అలాగే చెక్పోస్ట్ నుండి కిష్టాపూర్ వెళ్లే రోడ్డు పూర్తి గుంతల మయంగా మారడంతో ఆయా దారుల్లో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు నరకయాతనను అనుభవిస్తునా న్నరు. మేడ్చల్ పట్టణంలో అడుగడుగునా గుంతల మయంగా మారిన రోడ్ల వల్ల స్థానిక మేడ్చల్ పట్టణ ప్రజలు, వాహనదారులు ప్రతినిత్యం ఇబ్బంది పడుతున్నారు. ఇట్టి సమస్యను అధికారులు తక్షణమే స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**గజగజ వణుకుతున్న వాహనదారులు**

మేడ్చల్ పట్టణ పరిధిలో ఈ రోడ్డు ఎంచుకున్న గుంతల మయంగానే కనిపిస్తుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ద్విచక్ర వాహనం లేదా కారులో గుంతల మయంగా ఉన్న రోడ్లపై ప్రయాణించాలంటే వనుకు పుడుతుందని స్థానికులు అంటున్నారు. పూర్తి గుంతల మయంగా మారిన రోడ్లలో పయనించడం వల్ల తమకు ఆరోగ్య సమస్యలు ఏర్పడటమే కాకుండా వాహనాల ఫిట్నెస్ కూడా దెబ్బతింటుందని వాపోతున్నారు. ముక్కు పిండి పనులు వసూలు చేస్తున్న అధికారులు సరైన రోడ్లు అందుబాటులోకి తీసుకురావడంలో ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నిస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో మేడ్చల్ మునిసిపాలిటీ అధికారులు తీవ్రంగా వెనుకబడి ఉన్నారని స్థానిక పట్టణ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఖల్సాలో 'స్మార్ట్ లివింగ్' ద్వారా 'ఫిట్ ఇండియా'కు అభినందనలు





**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 29(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ శ్రీ చైతన్య స్కూల్ ఖల్సా బ్రాంచ్ లయన్స్ క్లబ్ సహకారంతో 'స్మార్ట్ లివింగ్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఆరోగ్యం, శ్రేయస్సు,ఫిట్ ఇండియా ఉద్యమం యొక్క స్ఫూర్తిని నొక్కి చెప్పే ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కీలకమైన ఆరోగ్య సేవలు ముఖ్యమైన జీవన పాఠాలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పలు ఆరోగ్య పరీక్షలు, స్ఫూర్తిదాయకమైన సెషన్ నిర్వహించబడ్డాయి. కంటి పరీక్ష విద్యార్థులకు ఉచితంగా సమగ్రమైన కంటి పరీక్షలు నిర్వహించారు. దంత పరీక్ష వృత్తిపరమైన దంత పరీక్షలు నిర్వహించి నోటి శుభ్రతపై సలహాలు సూచనలు అందించారు. మోటివేషనల్ క్లాస్ ఆరోగ్యకరమైన చురుకైన జీవనశైలికి సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులను ప్రోత్సహించడానికి ఒక ఆసక్తికరమైన సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం టి. సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిట్ ఇండియా ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నొక్కి చెప్పారు. మెరుగైన భవిష్యత్తు కోసం శారీరక దృఢత్వాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని వారిని ప్రోత్సహించారు. 'స్మార్ట్ లివింగ్' కార్యక్రమం యొక్క విజయం పాఠశాల యాజమాన్యం సిబ్బంది సమష్టి కృషితో సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హయత్ నగర్ ఖల్స బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జె. కిరణ్మయి, రీజినల్ ఇన్చార్జి వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, కోఆర్డినేటర్లు రవికుమార్, జితేందర్, డీన్ ఉమాకాంత్, ఇన్చార్జ్లు రాజశేఖర్, అరుణ ఆరోగ్య శిబిరాల నిర్వహణలో అందించిన అమూల్యమైన సహకారానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం లయన్స్ క్లబ్కు కృతజ్ఞతలు తెలిపింది. తద్వారా విద్యా ర్థుల విద్యాపరమైన అంశాలతో పాటు శారీరక, మానసిక శ్రేయస్సును కూడా పెంపొందించడానికి శ్రీ చైతన్య స్కూల్ కట్టుబడి ఉందని మరో మారు స్పష్టం చేసింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో డోకూరి ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్‌లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను డోకూరి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం అందలేదని, పేద ప్రజలకు అండదండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు పథకాలను అమలుచేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందన్నారు. ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు ఉన్నారు.

## క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల పరిష్కారం కోసం 3 నెలల ప్రచారం

### - మీ డబ్బు మీ హక్కు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం "మీ డబ్బు, మీ హక్కు అనే ట్యాగ్‌లైన్‌తో జాతీయ స్థాయి ప్రచారం ప్రారంభమైంది. గౌరవనీయ కేంద్ర ఆర్థిక మంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ఈ నెల 4న ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది 01. 10. 2025 నుంచి 31. 12. 2025 వం-కు మూడు నెలల పాటు కొనసాగుతుంది. పౌరులు క్లెయిమ్ చేయని వారి బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా ఆదాయాలు మొదలైన వాటిని క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించడమే ఈ ప్రచార లక్ష్యం. ఈ కార్యక్రమం జాతీయ ప్రాముఖ్యత కలిగినది. పౌరులు క్లెయిమ్ చేయని తమ ఆర్థిక ఆస్తులను న్యాయబద్ధంగా క్లెయిమ్ చేసుకునేలా చేయడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రచారంలో భాగంగా ఎమ్‌సీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏలతో కలిసి బ్యాంకులు సంయుక్త శిబిరాలను నిర్వహిస్తాయి. ఈ ప్రచారాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఈ శిబిరాలను దశలవారీగా నిర్వహిస్తున్నారు. క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల వాస్తవ యజమానులు నేరుగా లేదా ఆన్‌లైన్ మార్గాల ద్వారా వారి సంబంధిత బ్యాంకు, బీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ హౌస్, స్టాక్ బ్రోకర్ శాఖను సంప్రదించి ఆదాయాన్ని క్లెయిమ్ చేసుకోవడం ద్వారా ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ, జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనండి



**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భరత దేశం సమైక్యత, సమగ్రత, భద్రత పట్ల మన కట్టుబాటును బలపరచడానికి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31, 2025న దేశవ్యాప్తంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా సిఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 6 గంటలకు 2 కిలోమీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని, దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ కార్య క్రమాన్ని యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి
- నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెండ్
- సుధీర్ బాబు ఐపిఎస్, రాచకొండ పోలీస్ కమిషనర్







**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సరూర్ నగర్ స్టేడియంలో జరిగినటువంటి పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని, మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 2 వేల మందితో విద్యార్థులు, కాలనీ వాసులు, తదితరులు తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్ తేజ, సుధీర్ సంద్ర, డా, కవిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం సిపి మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు సేవలందించి అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకునేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రాచకొండ పోలుసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రాచకొండ కమిషనరేట్ లో ప్రతి ఒక్క నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెంప్ట్ చేస్తున్నామని, పోలీసులు అన్ని రకాల సేవలను ఏక కాలంలో పనిచేసి ప్రజలకు ఆరు విభాగాలుగా ఏర్పడి విజుబుల్ పోలిసింగ్ లో భాగంగా సేవలు అందిస్తు, ప్రజలకు ప్రత్యేక భద్రత కల్పిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పిల్లలకు దూరంగా ఉండే సీనియర్ సిటిజెన్స్ కి వారి ఇంటింటికి వెళ్లి సహాయసహకారం అందిస్తున్నామని అన్నారు. ఆపరేషన్ స్మైలీతో ప్రజలకు దగ్గర కావడం.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యమని, దేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా బాల కార్మికులను గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించామని గుర్తు చేశారు. ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనన్నారు. ప్రజలకు సేవలంధించే క్రమంలో పోలీసులు ప్రాణాలు కోల్పోతున్న సంగతి అందరికీ తెలిసిందేనని వారన్నారు దేశంలో ఎన్.బి.డబ్ల్యూ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది రాచకొండ సిపి సుధీర్ బాబు గుర్తు చేశారు. ప్రజలకు సేవలంధించే పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలి, ప్రజలకు అందించే సేవలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ తో పాటు చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వాళ్ళను శిక్షించడంలో రాచకొండ పోలీసులు ఎప్పుడైనా ముందుంటుందని గుర్తు చేశారు. అనంతరం సుద్దాల అశోక్ తేజ్ మాట్లాడుతూ.. పోలీసులతో గానీ, ప్రతి ఒక్కరితో మనం కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ ఉన్నట్లు మనం కూడా ప్రెండ్లీ సిటిజెన్ లాగా ఉండాలని, దేశం కోసం, మనం ఎంత ప్రశాంతంగా ఉంటున్నామో దానికి కారణం పోలీసులేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం కొన్ని పాటల రూపంలో ప్రజలు ఎలా ఉండాలో తెలిపారు. సుధీర్ సంద్ర మాట్లాడుతూ. సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉండాలో, సమాజంలో ఎలా మెదలాలో సూచించారు. పోలీసులు పడుతున్న కష్టాలని కళ్ళకి కట్టినట్లు చూపించి పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, డ్రగ్స్, గంజాయి, ర్యాగింగ్ తదితర వాటిపట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలకు చిక్కిన పెద్ద అంబర్ పేట్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రభులాల్

**లంచం డిమాండ్ చేసి అడ్డంగా దొరికిపోయిన వైనం ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీని ఆశ్రయించండి ఏసీబీ అధికారుల విజ్ఞప్తి**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** ఏసీబీ వలకు డబ్బులు డిమాండ్ చేస్తూ అవినీతి చేప చిక్కింది. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ ఏఈ( ఆపరేషన్) కార్యాలయంలో లైన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభులాల్ శ్రేయస్ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలోని నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ కు 63 కెవి ట్రాన్స్ఫార్మర్, కొత్త మీటర్లకు నెంబర్లను ఇవ్వడానికి బాధితుడి నుండి లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో బండ్లగూడ లోని తాజా టిఫిన్ వద్ద బాధితుడి నుండి లైన్ ఇన్స్పెక్టర్ ప్రభువులాల్ 6 వేల రూపాయల నగదు లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు పట్టుబడ్డాడు. ప్రభులాల్ నుండి 6 వేల రూపాయలు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి నాంపల్లి స్పెషల్ కోర్ట్ లో నిందితుడిని హాజరుపరిచారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయిన తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా వాట్సాప్ నెంబర్(9440446106) లను సంప్రదించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని వారు తెలిపారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సి టపాలిటీ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని 70 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ముందుకు వెళు తుందన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొత్త రేషన్ కార్డులు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్ష ుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, ముడిమ్యాల వైస్ చైర్మన్ మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, రాజశేఖర్, పడాల ప్రభా కర్, కేసారం శ్రీనివాస్ యాదవ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, విజయ్ కుమార్, యాదయ్య గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగల్లపాటి కనకరాజుకు విద్యా విభాగంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం



**నగారాం, అక్టోబర్ 29,** మానవ సేవతో పాటు విద్యా అభివృద్ధి రంగంలో విశిష్ట కృషికి గుర్తింపుగా పుదుచ్చేరిలో ఘనంగా జరిగిన అవార్డు వేడుక తరువాత సికింద్రాబాద్ నగారాం కు విచ్చేసిన సందర్భంలో ప్రముఖ విద్య వేత డాక్టర్ గంప విజయ్ కుమార్ వారికి స్వాగతం పలికారు తరువాత వారిని ఘనంగా సన్మానించారు గంప విజయ్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో నిర్వహించబడిన లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ ఫంక్షన్‌లో ప్రముఖ విద్యా మరియు సేవామూర్తి ప్రగల్లపాటి కనకరాజు విద్యా విభాగంలో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఈ ఘన సమారోహం సమాజ సేవ, విద్యా సేవా స్ఫూర్తి, వాసవి ధర్మతత్త్వాల సమ్మేళనంగా నిలిచింది అని అన్నారుఈ కార్యక్రమానికి పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి థిరు ఎన్. రంగస్వామి ముఖ్య అతిథిగా హాజరై అవార్డును స్వయంగా ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ “విద్యా విభాగంలో ప్రగల్లపాటి కనకరాజు సేవలు వాసవి తత్త్వానికి ప్రతిరూపం. విద్యారంగం ద్వారా సమాజ నిర్మాణానికి సేవ చేసిన వీరి కృషి ప్రశంసనీయమైంది” అన్నారు. పుదుచ్చేరి పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి థిరు కె. లక్ష్మీనారాయణన్ గౌరవ అతిథిగా హాజరై “విద్య అంటే కేవలం పాఠశాలలకే పరిమితం కాదు, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి. ఆ శక్తిని సమాజ సేవలో మలచిన వ్యక్తి ప్రగల్లపాటి కనకరాజు” అని అన్నారు. ఈ వేడుకకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు వివిఎన్. డైమండ్ కేజీసీఎఫ్ ఎరుకుల్ల రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ “విద్యా విభాగంలో సేవ చేయడం అంటే భవిష్యత్ తరాలకు వెలుగు పంచడం. కనకరాజు ఆ వెలుగు ప్రసారకులు. వాసవి మాత ధర్మ బోధనలతో ఆయన నడిపిన సేవా యాత్ర అందరికీ ఆదర్శం” అన్నారు. ఈ కార్యక్రమంలో వివిఎన్. సేవా సంకల్ప కేజీసీఎఫ్ సిద్ధ సూర్య ప్రకాశరావు (అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), వివిఎన్. ప్రతిభా సంకల్ప కేజీసీఎఫ్ గర్లపాటి శ్రీనివాసులు (అంతర్జాతీయ కార్యదర్శిపరిపాలన), వివిఎన్. ప్రొగ్. ప్రతిభా సంకల్ప కేజీసీఎఫ్ బోడ సాయి సూర్యప్రకాశ్ (అంతర్జాతీయ కార్యదర్శి సేవలు), వివిఎన్. విద్యా సంకల్ప కేజీసీఎఫ్ సుజాతా రమేష్ బాబు (అంతర్జాతీయ ఖజానాదారు 2025), వివిఎన్. సిల్వర్ కేజీసీఎఫ్ మురళి గుప్తా (జిల్లా గవర్నర్%-%వి 503 ఏ) తదితరులు పాల్గొన్నారు. అలాగే అవార్డుల కమిటీ అధ్యక్షుడు వివిఎన్. డైమండ్ కాదవెందీ శ్రీనివాస్ కూడా హాజరై అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు. అవార్డును స్వీకరించిన అనంతరం ప్రగల్లపాటి కనకరాజు మాట్లాడుతూ “ఈ గౌరవం నాకు లభించి ందంటే అది నా వ్యక్తిగత విజయమే కాదు, వాసవి మాత ఆశీస్సులతో విద్యారంగంలో సేవ చేస్తున్న ప్రతి వాసవియనుడి కృషికి గుర్తింపు. విద్యే సేవకు ప్రథమ పునాది. విద్య ద్వారా మనిషి మారితే సమాజం మారుతుంది. సేవే మన పూజ, ధర్మమే మన దారి” అని అన్నారు. వాసవి క్లబ్స్ సభ్యులు, విశిష్ట అతిథులు, సేవాస్ఫూర్తి గల వాసవియన్లు పాల్గొన్న ఈ వేడుకలో విద్యా, సేవా విలువల సమ్మేళనం సజీవంగా ప్రతిఫలించింది. పుష్పాలతో అలంకరించిన వేదికలో వాసవి మాత తత్త్వ స్ఫూర్తి ప్రతిధ్వనించింది. ఈ పురస్కారం ప్రగల్లపాటి కనకరాజు గారి జీవితానికి కొత్త వెలుగు, నూతన ప్రేరణను అందించింది. విద్యా సేవా రంగంలో ఆయన కృషి యువతకు మార్గదర్శిగా నిలుస్తోంది. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యా మరియు సేవా విభాగాల్లో అచంచలంగా కృషి చేస్తున్న ఇలాంటి మహనీయుల గుర్తింపే వాసవి ఉద్యమానికి బలం, సమాజానికి దిశ.

## వారసిగూడ పోలీస్ స్టేషన్‌లో స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** పోలీస్ కమమోరేషన్ సందర్భంగా వారాసిగూడ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు పోలీసు విభాగం వివిధ విభాగాల కార్యకలాపాలు, సైబర్ నేరాలపై అవగాహన, స్టేషన్‌లో నిర్వహించే రికార్డుల పద్ధతులు వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడగగా, పోలీసులు వాటికి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోలీసు వ్యవస్థపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని స్టేషన్ అధికారులు తెలిపారు.

## సుశీలమ్మ బొమ్మల కొలువు 50 ఏళ్లుగా ఆకర్షణగా నిలుస్తోంది



**సికింద్రాబాద్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** సుశీలమ్మ 50 ఏళ్లుగా బొమ్మల కొలువు ఆకర్షణగా నిలుస్తోంది. చిన్నారులకే కాదు, పెద్దలను కూడా ఆలోచింపజేస్తున్న ఈ బొమ్మల కొలువు ఇప్పుడు ఆ ప్రాంతంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 1978లో కేవలం మూడు బొమ్మలతో ప్రారంభమైన ఈ సంప్రదాయం ఇప్పుడు వందలాది బొమ్మలతో విశిష్టంగా మారింది. భావిగడ్డ సుశీలమ్మ 80 ఏళ్ల వయసులోనూ ఈ బొమ్మల కొలువును అత్యంత భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేస్తున్నారు. బొమ్మల కొలువులో తిరుమల తిరుపతి దేవస్థానం, అరుణాచలం అష్టలింగాలు, అయోధ్య రామాలయం, కైలాసం, ఖైరతాబాద్ వినాయక శోభయాత్ర వంటి పుణ్యక్షేత్ర దృశ్యాలతో పాటు పల్లెటూరి వాతావరణం, పుట్టిన రోజు వేడుకలు, ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ వంటి దృశ్యాలను సుందరంగా ప్రతిబింబించారు. ప్రత్యేకంగా షాపింగ్ కాంప్లెక్స్ ముందు బట్టల దుకాణం, వేలాడదీసిన దుస్తులు, పూసల అలంకరణలు సుశీలమ్మ స్వయంగా తయారు చేయడం విశేషం. ఆమె కొడుకులు, కోడళ్లు, మనవరాళ్లు అందరూ ఈ కార్యక్రమంలో భాగమై వారం రోజుల పాటు పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సుశీలమ్మ మాట్లాడుతూ "అద్దె ఇంట్లో యజమాని బొమ్మల కొలువు పెడుతుండగా నా కూతురు చూడడానికి వెళ్తుండేది. దాంతోనే మన ఇంట్లో కూడా ఏర్పాటు చేయాలని అనిపించి మొదలుపెట్టాను. అప్పటి నుంచి ఇది మా కుటుంబ సంప్రదాయంగా మారింది" అన్నారు. భావిగడ్డ మురళీధర్ అమృత, వెంకటేష్%-%రాజేశ్వరి, దేవేందర్ కుమార్ మాధవి దంపతులు ఈ బొమ్మల కొలువు వైశిష్ట్యాన్ని వివరించారు. సుశీలమ్మ మనవరాళు ఈ బొమ్మల ద్వారా పురాణ కథలు, సాంప్రదాయ విలువలు నేర్చుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావు తండ్రి మృతిపట్ల డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సంతాపం



**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తండ్రి కీర్తిశేషులు తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి హరీశ్ రావు నివాసానికి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించారు. తన్నీరు సత్యనారాయణ ప్రజాసేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా, సమాజ అభ్యున్నతికి కృషి చేసిన నేతగా గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, హరీశ్ రావు కుటుంబానికి భగవంతుడు ధైర్యం, శాంతి ప్రసాదించాలని ప్రార్థించారు.

### మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ...

# అప్రమత్తంగా ఉండాలి

- -జలమండలి,రెవెన్యూ అధికారులు
- జంట జలాశయాలకు మరోసారి భారీ వరద
- హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల
- గండిపేట జలాశయం నుండి 6 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల
- జలాశయానికి 3,400 క్యూసెక్కు ఇన్ఫ్లోరాగా, అవుట్ లో 2,240 క్యూసెక్కులు
- హిమాయత్ సాగర్ జలాశయం నుండి 4 గేట్లు,3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల
- జలాశయానికి 5,600 క్యూసెక్కులు ఇన్ఫ్లోరాగా, అవుట్ ఫ్లో 3,963 క్యూసెక్కులు
- హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు మూసివేత









**రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు. మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోనిగండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 పీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789.కి చేరింది దీంతో గండిపేట జలాశయం 6గేట్లను, 3 ఫీట్ల మీద పైకి ఎత్తి 2,240 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1762.25 ఫీట్లు, దీంతో జలమండలి అధికారులు 4 గేట్లను, 3 పీట్ల మీద పైకి ఎత్తి 3,963 క్యూసెక్కుల నీటిని మూసి లోకి విడుదల చేశారు. దీంతో మూసి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ వరద పెరిగే ప్రమాదం ఉన్నందున జలమండలి గేట్లను మరింత తెరిచే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తి నీరు విడుదల చేయడంతో ఆ వరద నీరంత ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ పైనుండి పారుతుంది. దీంతో సర్వీస్ రోడ్డు మూసివేసి రాకపోకలు నిలిపివేశారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారీ వర్షం

- - పొంగిపొర్లిన డ్రైనేజీలు, జలమయమైన రోడ్లు
- - తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- - నార్సింగి చౌరస్తా నుండి మంచిరేవుల వెళ్లే బిడ్జీపై నుండి వరద పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి
- - హిమాయత్ నగర్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ సైతం వరద దాటికి కొట్టుకుపోయింది
- - శంషాబాద్ బస్టాండ్ లో చేరిన వర్షపు నీరు,తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు







**రాజేంద్రనగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)** గత రెండు రోజులుగా భారీ వర్షం కురవడంతో బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్, రాజేంద్రనగర్,మణికొండ, నార్సింగి,బండ్లగూడ జాగీర్, మైలార్దేవుపల్లి,అత్తపూర్ ప్రాంతంలో రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి, వర్షపు నీటితో రోడ్లన్ని చెరువులను తలపించాయి. భారీ వర్షానికి డ్రైనేజీలు ఎక్కడికక్కడ పొంగిపొర్లయి, వర్షపు నీరు పెద్ద ఎత్తున శంషాబాద్ బస్టాండ్ లోకి చేరడంతో అక్కడ ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కవేలిగూడ, వెంకటాపూర్, మల్కారం,సుల్తాన్, కెబి దొడ్డి నుండి వచ్చే ఈసీ వాగు పెద్ద ఎత్తున వరద రావడంతో కెబి దొడ్డివద్ద పంటలు నీట మునిగాయి. హిమాయత్ సాగర్ జలాశయం నీటిని విడుదల చేయడంతో ఆ వరద నీరంతా హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీసు రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహిస్తుంది సర్వీస్ రోడ్ సైతం కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. గండిపేట జలాశయం నీటి విడుదల చేయడంతో నార్సింగి చౌరస్తా నుండి మంచిరేవుల గ్రామాల మధ్య బ్రిడ్జి పైనుంచి వరద పారడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ ఇబ్బందులు పడ్డారు. కాలనీలో ఎటు చూసినా రోడ్లపై మోకాళ్ళ లోతు నీరు చేరింది వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. భారీ వంషంలో సైతం ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కి అన్యాయం

**-గ్రాంట్ ఇన్ ఏడ్ కేటాయింపులపై పునఃసమీక్ష చేయాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ డిమాండ్**




**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అక్టోబర్ 27న దేశవ్యాప్తంగా ఉన్న 50 డెఫిసిట్ కంటోన్మెంట్ బోర్డులకు మొత్తం ?304.62 కోట్ల గ్రాంట్ ఇన్ ఏడ్ కేటాయించిన నేపథ్యంలో, దేశంలోనే అతిపెద్ద సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు కేవలం ?2.82 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర నిరాశ కలిగిస్తున్నదని కంటోన్మెంట్ వికాస్ మంచ్ తీవ్రంగా విమర్శించింది. 2011 జనగణన ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనాభా సుమారు 2.25 లక్షలు కాగా, ప్రస్తుతం ఇది 4.5 లక్షలకు పైగా చేరిందని, ఇంత భారీ జనాభా ఉన్న క్లాస్–వన్ కంటోన్మెంట్‌కు కేవలం రెండు కోట్లు 80 లక్షల రూపాయల కేటాయింపు అన్యాయం తప్ప మరేమీ కాదని మంచ్ పేర్కొంది. అదే సమయంలో, 50 వేల జనాభా కూడా లేని చిన్న కంటోన్మెంట్ బోర్డులకు 6 కోట్ల నుండి 25 కోట్ల వరకు నిధులు కేటాయించడం రక్షణ మంత్రిత్వ శాఖ కేటాయింపు విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శించింది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది . మొదటిగా గ్రాంట్ ఇన్ ఏడ్ కేటాయింపులపై ప్రత్యేక బోర్డు సమావేశం తక్షణం నిర్వహించాలి. ఆ తర్వాత సవరించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపి, కనీసం ?30 కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు కేటాయించాలి. మిగిలినది బోర్డుకు రావాల్సిన సర్వీస్ ఛార్జీలు, పెండింగ్ నిధుల వసూళ్లపై చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కేటాయింపుపై వెంటనే స్పందించకపోతే ప్రజల అభివృద్ధి పనులు తీవ్రంగా దెబ్బతింటాయని, ప్రజల ప్రయోజనార్థం కేంద్రం, బోర్డు దీనిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాలని కంటోన్మెంట్ వికాస్ మంచ్ డిమాండ్ చేసింది.

# భారీ వర్షాన్ని లెక్కచేయకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బండా కార్తీక్ రెడ్డి

**-బండ కార్తిక రెడ్డి పాదయాత్రకు ప్రజా స్పందన**





**సికింద్రాబాద్ , అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్ డివిజన్ సంజయ్ నగర్ మార్కెట్, వడ్రబస్తి ప్రాంతాల్లో బీజేపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండా కార్తీక్ రెడ్డి భారీ పాదయాత్ర నిర్వహించారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్యకు వెళ్లిన బండా కార్తీక్ రెడ్డి, ప్రతి ఇంటిని సందర్శించి బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఓటు వేయాలని ప్రజలను కోరారు. "అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సేవ ం ఇవి బీజేపీతోనే సాధ్యంఅని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి అభివృద్ధికి మద్దతివ్వండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మహిళా మోర్చా, యువ మోర్చా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షంలోనూ బండా కార్తీక్ రెడ్డి పాదయాత్రకు ప్రజలు విస్తృతంగా స్పందించడం విశేషం.

# గ్రంధాలయ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న డిజిటల్ గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయ చైర్మన్**



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న గ్రంథాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ గుప్తా అన్నారు. రెండు కోట్లతో నిర్మిస్తున్న డిజిటల్ గ్రంథాలయ నిర్మాణ పనులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రంథాలయ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. డిజిటల్ గ్రంథాలయం ప్రజలకు త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మత్స్య కార్మికులు వర్షాలు తగ్గిన తర్వాతనే వేటకు వెళ్లాలి**

**మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు**

**మహేశ్వరం, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్య కార్మికులు వర్షాలు తగ్గిన తర్వాతనే వేటకు వెళ్లాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రావద్దు అని ఆయన కోరారు. మత్స్య కార్మికులు భారీ వర్షాలకు చెరువులకు వేటకు వెళ్ళకూడదని పూర్తిగా వర్షాలు తగ్గిన తర్వాత వేటకు వెళ్లాలని భారీ వర్షాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని మత్స్య కార్మికులు జాగ్రత్త పాటించాలని కోరారు. వర్షాలకు విద్యుత్ స్తంభాలు ముట్టుకోకూడదని కరెంటు షాక్ కొట్టే ప్రమాదం ఉందని విద్యుత్ కు దూరంగా ఉండాలని ఆయన కోరారు. భారీ వర్షాలకు చెరువుల కుంటలు కాలువలు ప్రమాదంగా పారుతున్నాయని పిల్లలు యువకులు జాగ్రత్తగా ఉండాలని నిర్ల క్ష్యం పాటిస్తే ప్రమాదం జరుగుతుందని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# నిరుద్యోగుల తరపున పోరాడిన నాయకురాలి పై కోర్టులో ఇప్పటికీ కేసులు నాంపల్లి కోర్టుకు హాజరైన కేఎస్ శిల్పాచారి



**సికింద్రాబాద్ , అక్టోబర్ 29:** నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమం చేసినందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అక్రమ కేసులు బుక్ చేసిన సంఘటనలు ఇప్పటికీ కాంగ్రెస్ నాయకులను వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కేఎస్ శిల్పాచారి ఆమె మిత్ర బృందం బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నిరుద ్యోగుల హక్కుల కోసం, ఉద్యోగాల భర్తీకి, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆమె చేసిన ధర్నా లు, ఆందోళనలపై పూర్వ ప్రభుత్వ కాలంలో అనేక కేసులు నమోదు చేయబడ్డాయి. నేటికీ ఆ కేసుల విచారణలు కొనసాగుతుండగా, కేఎస్ శిల్పాచారి ధైర్యంగా న్యాయపోరాటం చేస్తూ, నిరుద్యోగుల న్యాయం కోసం తమ స్వరాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "నిరుద్యోగుల కోసం, పేదల కోసం, ప్రజా సమస్యల కోసం పోరాడితే కేసులుం పెట్టారు. కానీ మేము వెనక్కి తగ్గమం. ప్రజల పక్షాన ఎప్పటికీ నిలబడతాం," అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో కోర్టు వద్ద ఆమెకు సంఘీభావం ప్రకటించారు. ప్రజా సమస్యల కోసం కృషి చేసే నాయకురాలిపై రాజకీయ కక్షతో కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం అని వారు తీవ్రంగా విమర్శించారు.

# చలికి వణుకుతున్న నిరాశ్రయులకు సీఐ అనుదీప్ మానవతా సేవ



**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వర్షానికి తడిసి చలికి వణుకుతున్న నలుగురు నిరాశ్రయులను గమనించిన చిలకలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. ఆయన స్వయంగా వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి భోజనం పెట్టి అవసరమైన సదుపాయాలు కల్పించారు. అనంతరం పై అధికారుల సూచన మేరకు వారిని ఆలేటి ఆశ్రమానికి తరలించారు. చలికాలం మొదలైన ఈ రోజుల్లో వీధుల్లో నివసించే నిరాశ్రయులకు ఇలాంటి సహాయం అందించడం పట్ల స్థానికులు, ప్రజలు సీఐ అనుదీప్ సేవాభావాన్ని అభినందిస్తున్నారు.

# తెలంగాణ అగ్నిమాపక శాఖ చరిత్రలో తొలిసారి హెూం ప్రిన్సిపల్ సెక్రటరీ విస్తృత సమీక్ష



**సికింద్రాబాద్, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :** తెలంగాణ అగ్నిమాపక శాఖ చరిత్రలో ఇదే మొదటిసారి హెూం ప్రిన్సిపల్ సెక్రటరీ శాఖ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, ఫైర్ సిబ్బంది సాధిస్తున్న విజయాలు, ఎదురవుతున్న సవాళ్లు, అభివృద్ధి కోసం చేపట్టవలసిన చర్యలపై వివరంగా చర్చించారు. డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ విక్రమ్‌సింగ్ మాన్ ఐ పి ఎస్ , ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. శాఖకు అవసరమైన సాంకేతిక పరికరాలు, మౌలిక వసతులు, ఆధునిక శిక్షణా కార్యక్రమాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టి సారించారు. ఫైర్ సిబ్బంది సమాజ సేవలో చూపుతున్న నిబద్ధతను, త్యాగాన్ని ప్రశంసించిన సీవీ ఆనంద్ వారిని అభినందించారు. అగ్నిమాపక విభాగం మరింత సాంకేతికంగా, ప్రజలకు సమీపంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. ఈ సమావేశం ద్వారా ఫైర్ సర్వీసెస్ శాఖలో కొత్త ఉత్సాహం నెలకొంది. భవిష్యత్తులో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడానికి శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప మీ ఇళ్లనుండి బయటకు రావద్దు**

**తుక్కుగూడ బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్**



**మహేశ్వరం, అక్టోబర్ 29,(ప్రజా జ్యోతి) భారీ** వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుక్కుగూడ బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బరిగెల హేమలత రాజు గౌడ్ మాట్లాడుతూ అవసరమైన వస్తువులు, నగదు విలువైన వస్తువులను సురక్షితంగా నిల్వ చేయాలని బలమైన గాలులు వీచినప్పుడు చెట్ల కిందకు వెళ్లవద్దని అత్యవసర వైద్య కిట్‌ను సమీపంలో ఉంచుకుని అధికారుల సూచనలను పాటించాలనివిద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్‌లను తాకవద్దని మ్యాన్‌హోల్స్ మరియు డ్రైనేజీల కోసం వెతుకుతూ తిరగండివేగంగా ప్రవహించే చెరువులు మరియు వాగుల దగ్గరకు వెళ్ళద్దని వ్యవసాయ మరియు ఇతర పరిసర ప్రాంతాలలో విషపూరిత పాముల పట్ల జాగ్రత్త వహించండి పాత గోడలు మరియు పాత ఇళ్ళు కూలిపోయే ప్రమాదం ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** దక్షిణ తెలంగాణ వైపుకు మొంథా తుఫాన్ దూసుకొచ్చిన నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాద య్య అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. తుఫాన్ ప్రభావం కారణంగా బలమైన గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉందని ,ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. విద్యుత్ తీగలు, చెట్లు కూలే ప్రమాదం ఉన్న ప్రాంతాల వద్ద జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు, వృద్ధులు ఇంటి లోపలే ఉండేలా చూడాలి. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి," అని సూచించా రు. అదే విధంగా,మండల ఎంఆర్‌వోలు, ఎంపిడిఓలు, గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే పద్మారావు ప్రజల విజ్ఞప్తి**



**సికింద్రాబాద్, అక్టోబర్ 29. (ప్రజా జ్యోతి)** తుఫాన్ ప్రభావం నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ డిప్యూ టీ స్పీకర్, సికింద్రాబా ద్ ఎమ్మెల్యే పద్మారావు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లకూడదని సూచి ంచార ు. ప్రత్యేకంగా విద్యార్థులు, మహిళలు, చిన్న పిల్లలు, తుఫాను హెచ్చరికలు గమనించి సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించారు. అలాగే కరెంటు పోల్లు, పెద్ద వృక్షాల కింద లేదా వాటి సమీపంలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. అలాగే తుఫాన్ ప్రభావం నేపథ్యంలో సంబంధిత అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పద్మారావు సూచించారు. తుఫాన్ నేపథ్యం లో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి" అని ఎమ్మెల్యే పద్మారావు విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల వైద్య ఖర్చులకు శ్రీ గణేష్ ఎమ్మెల్యే అండ

**- కంటోన్మెంట్ ప్రజలకు ప్రభుత్వ ఎల్ఓసి తో ఆరోగ్య భరోసా**

**కంటోన్మెంట్ / సికింద్రాబాద్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన బొల్లారం రిసాల బజార్ నివాసి సయ్యద్ సర్దార్ బాషా గత సెప్టెంబర్‌లో అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చొరవ తీసుకొని, ప్రభుత్వ నిధుల ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ప్రభుత్వం నుండి ఎల్ ఓ సి లెటర్ ను మంజూరు చేయించి, నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం అందజేశారు. ఇటీవల సర్దార్ బాషా ఆరోగ్యం మళ్లీ క్షీణించడంతో అదనపు చికిత్స అవసరం ఏర్పడింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 6 నెలలు గడవకముందు మరోసారి ఎల్ ఓ సి మంజూరు సాధ్యం కాని పరిస్థితి ఉన్నప్పటికీ, వారి కుటుంబ ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా రెండో ఎల్ ఓ సి ని 2 లక్షల రూపాయలతో మంజూరు చేయించారు.



తుకారాం గేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సర్దార్ బాషా కుమారునికి ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్, సర్దార్ బాషా త్వరగా కోలుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు**



**చేవెళ్ల, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికుల కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం రావులపల్లికి చెందిన ముడిమ్యాల పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పట్లోళ్ల ప్రకాష్ రెడ్డి, కె. మధు, లక్ష్మణ్ కుమార్, బూర్ల మల్లేష్‌తో పాటు 50 మంది నాయకులు బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్స్ పేరిట బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని, అభ్యర్థుల గెలుపు కొరకు సైనికుల పనిచేయాలని సూచించారు. చేవెళ్లలో బిఆర్ఎస్ పటిష్టంగా ఉందని జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి , ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్, ఉద్యమకారుడు శేరి రాజ, పీఏసీఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి, సీనియర్ నేతలు మాజీ ఉప సర్పంచులు శేరి శ్రీనివాస్, గోనె మాధవ్ రెడ్డి, నాయకులు బ్యాగరి శివ కుమార్, బి. శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, కె. రాము, తదితరులు ఉన్నారు.



# జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట ఘన విజయం

**- రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి**

**మహేశ్వరం, అక్టోబర్ 29, (ప్రజా జ్యోతి)** జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట ఘన విజయం సాధించారని రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని ప్రాజెక్టు పనులపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ జాగృతి జనం బాటలో కవిత, ముంపు గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకుంటూ, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, %వ%ముంపు గ్రామాల్లో పునరావాస పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్‌లు, సోషల్ మీడియా విమర్శలతోనే సరిపెట్టుకున్నాయి తప్ప, ప్రజల మధ్యకు వెళ్లి వారి బాధలను తెలుసుకున్న సందర్భాలు చాలా తక్కువ. కానీ, కవితక్క నీళ్లు, నియామకాలు, నిధులు, అమరవీరులు, సామాజిక తెలంగాణ అంశాలపై ప్రజల్లోకి వెళ్లి మాట్లాడడంతో ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయి అని పాండురంగా రెడ్డి అన్నారు.



# కారును ఢీకొన్న డీసీఎం.. ముగ్గురికి గాయాలు

**చేవెళ్ల, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** కారును డీసీఎం ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల నుండి శంకర్ పల్లి వైపు వెళుతున్న డీసీఎం దేవుని ఎర్రవల్లి గేటు వద్దకు రాగానే ఊర్లోకి వెళుతున్న షిఫ్ట్ కారు ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న ఊరేళ్ళ కు చెందిన బండ్ల శేఖర్ కు స్వల్ప గాయాలు కాగా, అతని తల్లి చంద్రమ్మ , చెల్లెలు స్వప్న కు ఎడమ బుజం ఎముకలు విరిగాయి. తలకు కూడా బలమైన గాయాలు కావడంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నిండు కుండలా తలపిస్తున్న సహదేవి సముద్రం

- తుఫాను కారణంగా చెరువులు,కుంటలు నిండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న మండల రైతులు
- 45ఏండ్లగా నిండని వెల్జాల్ సహదేవి సముద్రం అలుగు పారిన సందర్భం
- 45ఏండ్ల కల నేరవేరడంతో వెల్జాల్ పరిసర ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలు...





**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** మొంథో తుఫాను కారణంగా తలకొండపల్లిలో ఒక్కసారిగా మంగళవారం రాత్రి బుధవారం ఉదయం అత్యధిక వం-ర్షపాతం నమోదయింది. మండల కేంద్రంలో 117.20మిల్లిమీటర్లు,రాంపూర్‌లో 11.6 సెంటీమీటర్లు అలాగే రంగారెడ్డి జిల్లాలో 13.9 సెంటిమీటర్ల అత్యధిక వర్షపాతం వెల్జాల్ గ్రామంలో నమోదయింది. ఈ సందర్భంగా మండలంలోని రాంపూర్ సూర్యారావు చెరువు నిండి అత్యధిక వేగంతో దాదాపు రెండు ఫీట్ల ఎత్తుతో 150మీటర్లకి పైగా వెడల్పుతో అలుగు పారింది. దింతో వెల్జాల్ సహదేవి సముద్రానికి అతి వేగంగా రాంపూర్,చంద్రధన గ్రామాల నుండి నీటి ప్రవాహం ఏర్పడింది. బుధవారం సాయంత్రం దాదాపు 7గంటల సమయానికి సహదేవి సముద్రం నిండి అలుగు పారింది. దీంతో ఒక్కసారిగా పరసర ప్రాంతాల రైతులు,ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 45ఏండ్ల నుండి సహదేవి సముద్రం నిండకపోవడంతో నేటితో అ కల నేరవేరడంతో వెల్జాల్ పరిసర ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. నాలుగున్నర దశాబ్దాల తర్వాత కడుపు నింపుకున్న సహదేవి సముద్రం,ఎన్నో ఏళ్ల వేసిన ఉదయం కల సహకారమైన వేళ,సహదేసముద్రం తన గడపను దాటుతూ చిరునవ్వులు చిందిస్తూ మత్తడి పారుతుంది. సహదేవి సముద్రం చెరువు మత్తడి పారుతుంది అంటే నేటి తరమా ఆస్వాదించే అవకాశం వచ్చింది. మండలంలోని చిపునుంతల అమ్రాయి చెరువు సైతం నిండు కుండల తలపిస్తుంది. మండలంలోని చెరువులు,కుంటలు నిండడంతో రైతులు,ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులు ప్రారంభం

## ప్రయాణికులు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి

**బోయిన్ పల్లి,అక్టోబర్ 29. (ప్రజజ్యోతి):** పారడైజ్ జంక్షన్ నుండి జాతీయ రహదారి–44 లోని డైరీ ఫామ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ప్రారంభం అవుతున్నందున నేటి నుండి 9 నెలలు ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరిగిందని, జాయింట్ కమిషనర్ అఫ్ ట్రాఫిక్ పోలీస్ డి. జోయెల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారడైజ్ జంక్షన్ నుండి జాతీయ రహదారి–44లోని డైరీ ఫామ్ రోడ్డు వం-కు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ప్రారంభానికి సంబంధించి, ఈ క్రింది రోడ్డు మూసివేతలు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యామ్నాయ మార్గాలు, అక్టోబర్ 30 నుండి సుమారు 9 నెలల పాటు అమలులో ఉంటాయని పేర్కొన్నారు. 1 బాలానగర్ వైపు నుండి పంజాగుట్ట/ట్యాంక్ బండ్ వైపు వెళ్లే ట్రాఫిక్ ప్రత్యామ్నాయ మార్గాన్ని తాడ్‌బండ్ – మస్తాన్ కేఫ్ – డైమండ్ పాయింట్, కుడి మలుపు – మడ్‌ఫోర్డ్ – ఎన్సిసి జూబ్లీ బస్ స్టేషన్ ఎస్బిఐ రహదారులను ఉపయోగించుకోవాలని, 2. సుచిత్ర వైపు నుండి పంజాగుట్ట ట్యాంక్ బండ్ వైపు వెళ్లే ట్రాఫిక్ ప్రత్యామ్నాయ మార్గాలు సేఫ్ ఎక్స్‌ప్రెస్ – ఎడమ మలుపు – బాపూజీ నగర్, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, మడ్‌ఫోర్ట్, ఎన్సిసి జూబ్లీ బస్ స్టేషన్ ఎస్బిఐ వైపు వెళ్లాలన్నారు. 3. ట్యాంక్ బండ్/రాణి గంజ్/పంజాగుట్ట/రసూల్‌పురా /ప్లాజా నుండి సిటిఓ జంక్షన్ ద్వారా తాడ్‌బండ్ వైపు వెళ్లే వాహనాలను రాజీవ్ గాంధీ విగ్రహం జంక్షన్ వద్ద అన్నానగర్, బాలంరాయి, తాడ్‌బండ్ వైపు మళ్లిస్తారు. 4. పంజాగుట్ట /ట్యాంక్ బండ్ వైపు వెళ్లే అన్నానగర్ నిర్వాసితులు రాజీవ్ గాంధీ విగ్రహం జంక్షన్ వైపు తప్పుడు మార్గాన్ని తీసుకోకుండా బైలేన్‌లను ( మీటింగ్ పాయింట్ బైలేన్, హాకీ గ్రౌండ్, పోలీస్ స్టేషన్ బైలేన్) ఉపయోగించాలని సూచించారు. ప్రత్యామ్నాయంగా, వారు తమ గమ్యస్థానాన్ని చేరుకవడానికి బాలంరాయ్ ద్వారా వెళ్లవచ్చని సూచించారు. ప్రయాణికులు మా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఏహైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్ బుక్ పేజీ ( facebook.com/HYDTP ))లో ట్రాఫిక్ నవీకరణలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ప్రయాణ సహాయం కోసం దయచేసి మా ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626 కు కాల్ చేయాలని చెప్పారు. మీ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని అభ్యర్థించారు.




# త్వరలో కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు

**గ్రేటర్ లో ఏకైక ఎస్సీ రిజర్వుడు కంటోన్మెంట్ లో మాదిగల వాటా కోసం పోరాటం.**
**మాదిగ ఉద్యమకారులు, వివిధ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం**
**ఇటుక గోపి మాదిగ, రొట్టెల సునీల్ మాదిగల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం**
**ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, బోయిన్ పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ డి.బి దేవుడు**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 29. (ప్రజజ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ లో ఏకైక ఎస్సీ రిజర్వుడు కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగలందరూ ఏకతాటిపై ఉండి తమ హక్కులను సాధించుకోవాలని, కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు పిలుపునిచ్చారు. క్లాసిక్ గార్డెన్ లో ఇటుక గోపి మాదిగ, రొట్టెల సునిల్ మాదిగ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి నియోజకవర్గ మాదిగ ఉద్యమకారులు రాజకీయ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయిన్ పల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కురగాయల మార్కెట్ వైస్ చైర్మన్ డిబి దేవుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో గల డ్రీమ్ ల్యాండ్ ఫంక్షన్ హాల్ లో మాదిగ సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కొత్తగా కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటయిందని తెలిపారు. ఇదే అంశంపై క్లాసిక్ గార్డెన్ లో కంటోన్మెంట్ నియోజకవర్గ మాదిగ సోదరుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే వాటిపై మాదిగ సంఘాల నేతలతో సంఘానికి ఉపయోగపడే సూచనలు సలహాలపై చర్చించారు. త్వరలోనే కంటోన్మెంట్ మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి కమిటీ వెయ్యనున్నట్లు ప్రకటించారు. మాదిగ జాతి ప్రయోజనాల కొరకు కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఇటుక గోపి మాదిగ, రొట్టెల సునిల్ మాదిగ, డి.వై. సత్యనారాయణ, అడ్వకేట్ వినోద్, దర్గ రవి కుమార్, పరమేశ్వర్, విజయరామారావు, ఉప్పలేటి రాజెందర్, ఎ.ఎల్. అనంద్, సంద్రపాటి నాగరాజు, దర్మి అన్న, గొట్టే గిరిదారి, యాదగిరి, వెంకట్రావు, విజేయ్, రామారావ్, జేయింద్, బాబు, జోడి బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోని కావేరీ ట్రావెల్స్ సిబ్బంది

## తగ్గేదేలే అంటున్న కావేరి ట్రావెల్స్ డ్రైవర్లు




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని బస్సులో మంటలు చెలరేగి 19 మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతైన విషయం అందరికీ విధితమే. అయినా కూడా ట్రావెల్స్ బస్సు డ్రైవర్ల తీరులో మార్పు రావడం లేదు,తగ్గేదే లే అంటూ తమ దూకుడు పెంచుతున్నారు. బుధవారం సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో( టీఎస్ 08 ఈఈ 0126) కారు డ్రైవర్ విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ బస్ స్టేషన్ ప్రక్కన పూలు కొనుగోలు చేసేందుకు కారును పక్కకు ఆపి వెళ్ళాడు. కారు వెనుక వైపు నుండి వచ్చిన కావేరి ట్రావెల్స్ కు చెందిన బస్సు డ్రైవర్( ఓడి18 పి9229) కారును ముందుకు వెళ్లాలంటూ చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలుగుతుందనే కనీస ఆలోచన లేకుండా బస్సు హారన్ కంటిన్యూగా కొడుతున్నాడు. ఈలోపు కారు డ్రైవర్ వచ్చి తన కారును తీసి విజయవాడ వైపు వెళుతుండగా కావేరీ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ సాయంత్రం వేళ ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా కారును ఓవర్ టేక్ చేసేందుకు వేగంగా బస్సు నడుపుతూ రోడ్డుకు ఎడమవైపు ముందుకు వెళ్లి కారు డ్రైవర్ కు అడ్డంగా బస్సు నిలిపి కారు డ్రైవర్ తో గొడవకు దిగాడు,కుంట్లూరు చౌరస్తాలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఇదంతా గమనించి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ ను నిలదీశారు. రోడ్డు రద్దీగా ఉండే ఈ సమయంలో పెద్ద వాహనం అయిన నీ బస్సును ఇలా వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే బాధ్యులు ఎవరని వారు ప్రశ్నించారు. తరువాత డ్రైవర్ లైసెన్స్ అడిగి తీసుకొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించి అక్కడి నుండి పంపించి వేశారు.

# జన్మదిన వేడుకల్లో మున్నూరు కాపు సంఘం నాయకులు




**సికింద్రాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో బత్తుల రాములు మనుమడు జన్మదిన వేడుకల లో కాపు కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు గంప చంద్రమోహన్ జన్మదినం జరుపుకుంటున్న చిన్నారిని ఆశీర్వదించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మహాసభ వైస్ ప్రెసిడెంట్ జితేందర్, చేర్యాల శ్రీనివాస్, ఉగ్గే శ్రీనివాస్ పటేల్, మాడ ప్రమోద్, మున్నూరు చందు, కట్కూరి శ్రీకాంత్, షామీర్పేట్ కృష్ణ, గంధం మురళి, ముతినేని రాజేందర్, హరికృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ ఐక్యత, అభివృద్ధి, యువత సామాజిక సేవల పట్ల కృషి గురించి చర్చించారు.

# రావిర్యాల పెద్దచెరువు ముంపును అరికడతాం కేఎల్ఆర్

**తూములు, గుర్రపుడెక్క సమస్యకు త్వరలోనే పరిష్కారం**

**రోడ్డు మరమ్మతులు, బ్రిడ్జి నిర్మాణంపై అధికారులతో చర్చ**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ భక్తులకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ**



**మహేశ్వరం, అక్టోబర్ 29,(ప్రజా జ్యోతి)** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన తప్పులకు ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి, సహజ వనరులను నాశనం చేయటం వల్ల తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల పెద్ద చెరువు ఉప్పొంగి రోడ్లు, కాలనీలు ముంచెత్తుతు న్నాయని కేఎల్ఆర్ అన్నారు. శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయం రోడ్డు మరమ్మతులు, చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, బ్రిడ్జి పునరుద్ధరించి సమీప గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం త్వరలో కల్పిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. తూములను పునరుద్ధరించి చెరువు ముంపు నుంచి రోడ్డు, కాలనీలను కాపాడుతామని సంబంధిత అధికారులతో మాట్లాడారు. హెచ్ఎండిఏ, ఆర్ అండ్ బి, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని లక్ష్మారెడ్డి కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్య ంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. పాతబడిన ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దని. ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని అన్నారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండా లని, ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సొంతింటి కలలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- చుక్కాపూర్‌లో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..**

**- అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం..**

**- మాజీ ఎంపిటీసి దాసరి యాదయ్య**

**తలకొండపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చింతపల్లి మల్లమ్మకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయబడింది. ఇందిరమ్మ ఇంటి సాంక్షన్ ప్రొసీడింగ్ కాపీని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం లబ్ధిదారులకు అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు నిదర్శనం గ్రామానికి మంజూరైన ఇండ్లు సాక్ష్యం అని గ్రామ మాజీ ఎంపీటీసి దాసరి యాదయ్య పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి



దాసరి యాదయ్యతో పాటు ఏమిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కాలూరి నరసింహ, గ్రామపంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, కాడిగా చంద్రకుమార్, దేశం రఘు మారెడ్డి, దేశం శ్రీనివాస్ రెడ్డి, తొగరి పోచయ్య, చింతపల్లి దీపిక తదితరులు ఉన్నారు.ం

# ఆలయ అభివృద్ధిలో ఇల్లు కోల్పోయిన బాధితులతో కలెక్టర్ సమావేశం:




## ఆస్తులు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం వరించిన కలెక్టర్:

**కొడంగల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గ కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశము నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. బుధ వారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా నిగోసేషణ్ కమిటి ద్వార జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశము నిర్వహించడం జరిగింది. దేవాలయ విస్తరణ లో బాగంగా సుమారు 8000 గజాలలో భూ సేకరణకు సంబంధించి ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో మాట్లాడారు. భూమి విలువ, ఇండ్ల విలువ ను బట్టి నష్టపరిహారంతో పాటుగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని చెల్లించడం జరుగుతుందన్నారు. పై విదంగా ఇండ్ల నష్ట పరిహారం తో పాటుగా స్వచ్చందంగా ఇవ్వడానికిఅంగీకరించారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ , కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఆలయ ఇ ఓ రాజేందర్ రెడ్డి, తహసిల్దార్ రాంబాబు , జి సెక్షన్ సుపరింతెన్డెంట్ నఫీజ్ పాతిమా , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్

**కొడంగల్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి న్యూస్:** వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గం శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు చెక్కుల పంపిణి చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణ లో బాగంగా దేవాలయ అభివ్రుది కి సంబంధించి ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారంగా చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణి చేశారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాసిల్దార్ రాంబాబు , మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధారూర్-నాగసముందర్ రాకపోకలు బంద్,



**ధారూర్ అక్టోబర్ 29( ప్రజా జ్యోతి)**
కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు భారీ వర్షానికి ఉదృత్వంగా ప్రవహించడంతో నాగసమందర్ నుంచి ధారూర్ రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోట్ పల్లి అలుగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నాలు చేయవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పోలీస్ లు ఇరువైపులా బారి కేడ్లు ఏర్పాట్లు చేశారు.